# అర్ధ రాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 14:** జిల్లాలో అర్ధరాత్రి జిల్లా ఎస్పీ అశో క్ కుమార్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధ రాత్రి సమయంలో జగిత్యాలటౌన్,కోరు ట్ల,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లలో ని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు.అ ర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలిం గ్ గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్ర త్య క్షంగా పరిశీలించారుఅనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా త నిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ జీడీ బుక్‌ను పరిశీలించారు.ఆ సమయంలో స్టేషన్ లో ఉన్న సిబ్బంది వివరాలు విధులను అడిగి తెలుసుకున్నారు.రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు.

# లక్ష్మీపూర్‌లో బస్సు షెల్టర్ నిర్మాణానికి హామీ



**అక్షర వేదం/మంథని:** శుక్రవారం ఆకస్మికంగా మంథనికి వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే డా.వివేక్ వెంకటస్వామి ని, లక్ష్మీపురం ప్రజలు కలిశారు.తమ గ్రామం బస్ స్టాప్ వద్ద బస్ షెల్టర్ లేక బస్ కొరకు ఎండలోనే నిరీక్షించవలసిన పరిస్థితి ఉందని తెలిపారు. ప్రజలు వేచి ఉండడానికి ఒక బస్ షెల్టర్ నిర్మాణం, చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన వివేక్ వెంకటస్వామి బస్సు షెల్టర్ నిర్మాణం కోసం ఎస్టిమేట్ కాపీ వేసుకొని అందజేయవలసిందిగా తెలియజేశారు. వాళ్ళు అడిగిన వెంటనే బస్సు షెల్టర్ తెలిపారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ వారి ఉచిత కంటి ఆపరేషన్



**అక్షర వేదం/మంథని:** శ్రీ వైద్య ఫౌండేషన్ పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకుల చైర్మన్ బుద్దార్థీ సతీష్ కుమార్. ఆప్తమిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు హైదరాబాదులోని ప్రముఖ పుష్పగిరి ఐ హాస్పిటల్ వారి, సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఈ ఉచిత కంటి ఆపరేషన్ చేస్తున్న పుష్పగిరి వైద్య బృందానికి ప్రత్యేక హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ మసక బారిన వృద్ధప్య జీవితాల్లో కంటి ఆపరేషన్లు చేసి వెలుగులు నింపుతున్న పుష్పగిరి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు ఈ రంగుల పండుగ సందర్భంగా వారి జీవితాలలో రంగుల వలె జీవితాల్లో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాము. కుడదులు రంజిత్, కూడుదుల సంతోష్ తాటి నాగరాజు గౌడ్, నార్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ప్రోగ్రాం

**అక్షర వేదం/మంథని:** మంథని పట్టణ,పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం రోజున జరిగిన డయల్ యువర్ ఆఫీసర్ ప్రోగ్రాం నందు మంథని డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ వివిధ ప్రాంతాల నుండి ప్రయాణికులు అడిగిన ప్రశ్నలు,వారి సలహాలు,సూచనలు వినడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ముగ్గురు ప్రయాణికులు మంథని జమ్మికుంట,వయా ఓడేడు సర్వీసు పున ప్రారంభించగలరని కోరగా త్వరలోనే ఈ సర్వీస్ పున ప్రారంభిస్తామని డిఎ మ్ తెలిపారు.ఒక ప్రయాణికుడు కరీంనగర్ నుండి మంథనికి రాత్రి 9 తర్వాత బస్సు ఉండేలా కోరగా తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# సైబర్ చీటర్స్‌ని పట్టుకున్న మంథని సీఐ




**అక్షర వేదం/మంథని..** మంథని మండలం ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మి తన కుమారుడు చనిపోగా కుమారుని అకౌంట్లో ఉన్నటువంటి 4,49,000 రూపాయలను తేదీ 25.04.2024 రోజున లక్ష్మి తన %దీ×% అకౌంట్ లోకి బదిలీ చేయించుకుంది. తరువాత తేదీ 04.09.2024 రోజున లక్ష్మి అ డబ్బులను డ్రా చేసుకుందామని బ్యాంకుకు వెళ్లగా ఆమె అకౌంట్లో డబ్బులు లేవని బ్యాంకు వారు తెలుపగా ఆమె మంథని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు విచారణ అధికారి అయిన మంథని సీఐ బి రాజు బ్యాంకు స్టేట్మెంట్ లు మరియు టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా నిందితులను చేదించి నిందితులు అయినటువంటి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ కు చెందిన దామరకుంట అశోక్, తండ్రి పేరు: పోచయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: మాదిగ మరియు గుండ్ర ప్రశాంత్ కుమార్, తండ్రి పేరు: నరసింహులు, వయస్సు: 28 సంవత్సరములు, కులం: మాదిగ అనువారు సులభంగా డబ్బులు సంపాదించడం కోసం ఫిర్యాదు యొక్క అకౌంటు నెంబర్ ను మొదటి నిందితుడైన అశోక్ యొక్క ఫోన్ నెంబర్ కు ఉన్నటువంటి పేటీఎం యాప్ కు అనుసంధానం చేసి ఫిర్యాదు యొక్క అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు డ్రా చేసుకొని వారి జల్సాలకు మరియు కుటుంబ అవసరాలకు వాడుకున్నారని నిందితులు చేసిన తప్పని ఒప్పుకోగ వారిని 13-03-2025 నాడు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి పంపించారు

# ముస్లింలు కేవలం ఓటు బ్యాంక్ మాత్రమేనా..?: ముహమ్మద్ ముజాహిద్



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 14:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముస్లిం లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులో చోటు కల్పించకపోవడంపై తీవ్ర అ సంతృప్తి వ్యక్తమవుతోంది. యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముహమ్మద్ ముజాహిద్ ఈ విషయం పై గళమెత్తుతూ, “ముస్లింలు కేవ లం ఓటు బ్యాంక్ మాత్రమేనా?” అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ముజాహిద్ మా ట్లాడుతూ తెలంగాణలో 16శాతం ముస్లింలు ఉన్నప్పటికీ వారికి త గిన ప్రాధాన్యత హక్కులు దక్కడం లేదనితెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.తెలంగాణ కాం గ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన ము జాహిద్, “గత బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమం కోసం ?3,003 కోట్లు కే టాయించారు.కానీ ఆ మొత్తం నుం చి ?1,000 కోట్లు కూడా ఖర్చు చే యలేదు!”అని ప్రభుత్వ తీరును ఎండగట్టారు.కేవలం బడ్జెట్ ప్రకటిం చడం సరిపోతుందా ఈ నిధులు ఖర్చువ్వకపోతే ముస్లిం మైనార్టీలకు ఉపయోగమేంటి అని ప్రశ్నించారు.బీసీ ముస్లింలకు రిజర్వేషన్ కల్పిం చాలనీ ముజాహిద్ డిమాండ్ చేసా రు త్వరలో తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే 42 శాతం బీసీ రి జర్వేషన్ బిల్లులో ముస్లింలకు చో టు ఇవ్వకపోవడం తీవ్రఅన్యాయం అని ముజాహిద్ మండిపడ్డారు. ప్ర భుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని సవరించాలం టూ ఆయన డిమాండ్ చేశారు. **ముజాహిద్ డిమాండ్లు**బీసీ ముస్లింలను రిజర్వేషన్ బిల్లు లో చేర్చాలి.రిజర్వేషన్ శాతం 42 నుంచి 52శాతం కు పెంచాలి. ప్ర త్యేకంగా బీసీ ముస్లింలకు కార్పొరే షన్ చైర్మన్ కేటా యించాలి మా హక్కు ఇవ్వకపోతే తీవ్ర నిరసన చే పడతాం అని హెచ్చరించారు. కోర్టులో న్యాయపోరాటం చేస్తాం.ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన చేపడతాం. ఎన్నికల్లో ఓట్లతో బుద్ధిచెప్తాం.తెలంగా ణలో 16శాతం ముస్లింలు ఉన్నా వారిని అణచివేయ దమెందుకు ముస్లింలు కేవ లం ఓటు బ్యాంక్ మాత్రమేనా అని ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు.ముస్లింలు ఓటు బ్యాంక్ మాత్రమే కాదు గెలుపును ని ర్ణయించే శక్తి అంటూ ముజాహిద్ హె చ్చరించారు.ముస్లింల సంక్షేమానికి ప్ర భుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.ఈ కార్యక్రమంలో పలు ము స్లిం బీసీ సంఘాలు పాల్గొన్నాయి.బీసీ మైనారిటీ సంక్షేమ సంస్థ (దుదేకుల, నూ ర్బాష్, పంజారి, అన్సారి, మన్సూ రీ). తెలంగాణ తుర్కాకశ సంక్షేమ సం ఘం.రీజినల్ ముస్లిం ఫెడరేషన్ తెలం గాణ సంచార ముస్లిం తేగల సంఘం. తెలంగాణ ముస్లిం ఫకీర్ బీసీ ఈ 4 సంక్షే మ సంఘం. తెలంగాణ నూర్బాషా దు దేకుల ముస్లిం సంక్షేమ సంస్థ.ముస్లింల హక్కుల కోసం పోరాడతామని వారిని కే వలం ఓటు బ్యాంక్‌గా చూసే రాజకీయాలకు ఇక సమయం ఆసన్న మైందని ము జాహిద్ స్పష్టం చేశారు.

# రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా హోలీ సంబరాలు



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ :మార్చి 14:** పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ, అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహోలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు.ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిపి ఎ,బాస్కర్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్లారెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ లు, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూకల బానయ్యను పరామర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**అక్షర వేదం/మంథని:** మాల మహానాడు రాష్ట్ర నాయకుడు నూకల బానయ్య అనారోగ్యం చేత హైదరాబాద్ నిమ్స్ లో 25 రోజులుగా చికిత్స పొందారు. చికిత్స అనంతరం మంథని స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామీ శుక్రవారం నూకల బానయ్యను, పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం పాలయ్యామని అధైర్యపడవద్దని ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని వివేక్ హామీ ఇచ్చారు. నూకల బానయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులునూకల శంకర్, కొవ్వూరి రాజలింగు, జంజర్ల రాజు, అప్పాల పోచమల్లయ్య, బోగే లింగయ్య, బడికెల నర్సయ్య, దాసరి గట్టయ్య, ముంత పోచయ్య, గడిపెల్లి అజయ్,దార మధు, జంజర్ల శంకర్,పొనగంటి రమేష్, దాసరి రాజేశం, నూకల సురేందర్, నూకల కమల్, ఆర్ల దేవేందర్, జంజర్ల సుదర్శన్, ఆర్ల క్రాంతి, కొవ్వరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని తదితరులు పాల్గొన్నారు...

# గొదుర్ వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 14:** ఇబ్రహీంపట్నం మండలంలోని గో దురు గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరా లు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళావేదిక వద్ద గ్రామస్తులు పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగురంగుల కలర్స్ తో హోలీ సం బరాలు జరుపుకున్నారుమెట్ పల్లి పట్టణంలో శుక్రవారం హోలీ సంద ర్భంగా ప్రజలు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందం లో మునిగితేలారు.ఆత్మీయ మిత్రు లతో శుక్రవారం హోలీ పండుగ సం దర్భంగా వేడుకలను ఘనంగా ని ర్వహించుకున్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ అభివృద్ధి కమిటీ చై ర్మన్ ఎడపల్లి వెంకటస్వామి ఉపాధ్యక్షుడు తడసిన ప్రవీణ్ క్యాషియ ర్ రాధారపు రాజు రైటర్ వల్ల కొండ శ్రీధర్ మరియు గ్రామ అభివృద్ధి క మిటీ సభ్యులు అందరూ ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ( 1992-93) బ్యాచ్ మిత్రులు హోలీ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 14:** మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం హోలీ సందర్భంగా ప్రజలు హోలీ పండుగను ఘనంగా జరుపుకు న్నారు.ఈ వేడుకలను పురస్కరిం చుకొని పదవ తరగతి (1992-93) బ్యాచ్ తమ సన్నిహితులకు ఒకరి నొకరు రంగులను చల్లుకుని ఆనం దంలో మునిగితేలారు.ఆత్మీయ మి త్రులతో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకొని ఒకరికొకరు శుభా కాంక్షలు. తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అత్మీయ మిత్రులైన మహమ్మద్ ఆజీమ్ ,సుధాకర్, సం తోష్, హరి ప్రసాద్,వెంకటేష్, భు మేశ్వర్, సత్యనారాయణ, వేణుగో పాల్ మరియు పుల్ల శేఖర్ లతో హోలీ పండుగ ఉత్సవాలను ఆ నందో త్సవాలతో జరుపుకోవడం జరిగింది.

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**అక్షర వేదం/కోరుట్ల మార్చి 14:** మెట్ పల్లి పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘంలో హోలీ సంబరాలు ఘనంగా ని ర్వహించుకోవడం జరిగింది.ఇట్టి సందర్భంగా సంఘం సభ్యులు అధి క సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ వే డుకలు నిర్వహించుకున్నారు.ఇట్టి సందర్భంగా అధ్యక్షులు ముత్యాల రమేష్ మాట్లాడుతూ మేము ప్రతి సంవత్సరం హోలీ పండుగని ఘ నంగా నిర్వహించుకోవడం ఆనవా యితిగా వస్తుందని అదేవిధంగా శుక్రవారం కూడా ఇట్టి సంబరాలను చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు న డికుడ పెద్ద సాయన్న ,కోశాధికారి చిట్యాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వెల్లుల్ల సతీష్ సంఘ స భ్యులు రాసమళ్ళ శ్రీహరి, సమ్మెట రాజేష్ ,కొదురుపాక శంకర్, చిట్యా ల శంకర్, పగడాల శేఖర్, రాచకొం డ రాము,రాచకొండ భూమయ్య, చిట్యాల చంద్రం, దేవేందర్ సదా నందం సురేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



